# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది :ఎంపీడీవో బాలాజీ

**పెద్దపంజాణి, సెప్టెంబర్ 6(నవభూమి):**నేటి సమాజంలో ఎంతో ఉత్తమమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి నని ఎంపీడీవో బాలాజీ వ్యాఖ్యానించారు. మండలంలోని శంకర్ రాయలపేట గ్రామంలోని జ్యోతి రావు పూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ..... ఈ సమాజంలో ఏ స్వార్థం లేకుండా తాను ఒకే చోట ఉంటూ తన విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే చూసి ఆనందించే వ్యక్తి ఉపాధ్యాయులను అలాంటి గురువులను పూజించడం చాలా గర్వకారణం అని ఆయన తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా గురువులు చెప్పిన దానిని ఆలకించి బాగా చదివి వారికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం గ్రామ సేవ సమితి అధ్యక్షులు రామ్మూర్తి చేతుల మీదగా 240 మంది విద్యార్థులకు ప్లాస్టిక్ బాక్సులు మరియు చాక్లెట్స్ పంచిపెట్టారు. అలాగే విద్యార్థులకు అవసరమైన బీపీ మిషన్, నేబిలైజర్, ఆక్సా మీటర్, ధర్మ మీటర్ వంటి మెడికల్ కిట్లును పాఠశాలకు అందజేశారు. అలాగే విలేజ్ క్లినిక్ అవసరమైన కుర్చీలు మరియు ఫ్యాన్లను గ్రామ సేవ సమితి ద్వారా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప,ఈఓఆర్డి శారదా దేవి, ప్రిన్సిపల్ జోష్న, సినీ గేయ రచయిత జొన్నవిత్తుల శ్రీరామ చంద్ర మూర్తి, స్థానిక సర్పంచ్ హరినాథ్, గ్రామ సేవా సమితి కార్యదర్శి ధనంజయ లతోపాటు పలువురు



ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండలరావు పాలెంలో నూతన దేవాలయం ప్రారంభం



**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యందు భయభక్తులు కలిగి దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని ఏలూరు ఆర్.సి.యం చర్చి పీఠాధిపతి, రెవరెండ్ ఫాదర్ పొలిమేర జయరావు అన్నారు. శనివారం పెదవేగి మండలం కొండలరావుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాథలిక్ చర్చి ను కొండలరావుపాలెం గ్రామానికి చెందిన చర్చి ఫాదర్ తో కలిసి రెవరెండ్ పొలిమేర జయరావు, దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరితో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న దెందులూరు మాజీ శాసనసభ్యులు శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి . జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయబాబు, మాజీ బ్యాంక్ అధ్యక్షులు పాలడుగు పెద్దబాబు, పామర్తి వీరస్వామి, పర్వతనేని నరేంద్ర, కొండలరావు పాలెం గ్రామస్తులు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా ఫుట్బాల్ ప్లేయర్ బాలు జన్మదిన వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి:** ఏలూరు స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జి.ఎస్.ఎస్.పవన్ కుమార్ వారి ఆధ్వర్యంలో సీనియర్ ఫుట్బాల్ ప్లేయర్ అయిన బాలు నీ దుస్సాల్వాతో సత్కరించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తోటి సీనియర్ ఆటగాళ్లు గొంతిన రామకృష్ణ ,సూర్యప్రకాష్,సంతోష్ శ్రావణ్ కుమార్,రాము,శేషు,నాగరాజు,స్రవంత్, రామరాజు,ధర్మేందర్,బన్నీ,సాయి,నాని,భాస్కర్,సురేష్,అనిల్,తదితరులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


## టిడిపి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** ఏలూరు శనివారపు పేట లో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రజలకు నూతన సాంకేతికత ద్వారా సౌకర్యవంతమైన, పారదర్శకమైన రేషన్ పంపిణీ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి 26వ డివిజన్ ఇంచార్జి సిహెచ్ గణేష్, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అమలులోకి రావడం వలన ఎలాంటి అవకతవకలు లేకుండా, ప్రతి అర్హత ఉన్న కుటుంబానికి సరైన సమయానికి సరుకులు అందుతాయనీ, ప్రజలకు ఇది ఒక పెద్ద ఉపశమనం అనీ తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం వలన నిజమైన లబ్ధిదారుడే ప్రయోజనం పొందుతాడు నీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో రాప్తాడు సత్తా చూపాలి

**అనంతపురం, సెప్టెంబర్ 6 (నవభూమి):** అనంతపురంలో ఈ నెల 10న జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను ఘనవిజయం చేయాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాప్తాడు పరిటాల రవీంద్ర భవన్‌లో శనివారం జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో నేతలు పాల్గొని సభ ఏర్పాట్లపై చర్చించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ రాప్తాడు టీడీపీకి కంచుకోటగా నిలుస్తోందని, సభ విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. గత వైసిపి దుర్మార్గ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడగా, కూటమి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సభ జిల్లాలో జరగడం గర్వకారణమని, ప్రతీ నాయకుడు, కార్యకర్త గ్రామాల స్థాయి నుంచి ప్రజలను తరలివచ్చేలా కృషి చేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలపై మహిళల్లో విశేష స్పందన ఉందని, కనీసం 50 వేల మందికి తగ్గకుండా రాప్తాడు నుంచి హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, అబ్జర్వర్ ఆదోని కృష్ణమ్మతో పాటు అనేక మంది నేతలు పాల్గొన్నారు.




### త్రిబుల్ ఐటీ కోర్స్ పూర్తి చేసిన

# విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించాలి

◆ పిడిఎస్‌యు డిమాండ్:ఎంపీ హరీష్‌కు వినతి

**ఉప్పలగుప్తం (నవభూమి):** ప్రభుత్వ విద్యా సంస్థ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ నూజివీడు త్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లించి ధ్రువపత్రాలు తక్షణం అందించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శనివారం అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగిని కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ఎంపీ హరీష్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోవడం వలన కోర్సు పూర్తి చేసి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించకుండా రెండు లక్షల 25 వేల రూపాయలు ఫీజు కడితేనే ధ్రువపత్రాలు అందిస్తామని త్రిబుల్ ఐటీ యాజమాన్యాలు పేద విద్యార్థులను వేధించడం అన్యాయమని ఎంపీ హరీష్ కు వివరించి ఆవేదన వ్యక్తం చేశారు ఆర్థిక స్తోమత లేక లక్షలాది రూపాయలు త్రిబుల్ ఐటీ యాజమాన్యానికి చెల్లించలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్రువపత్రాలు లేకపోవడంతో పై చదువులకు ఉద్యోగాలకు వెళ్లే అవకాశాలు కోల్పోతున్నారని హరీష్ బాలయోగికి తెలిపారు ప్రభుత్వ విద్యాసంస్థలో పేద విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధించడం దారుణమని అన్నారు అమలాపురం పార్లమెంట్



నియోజకవర్గం లో త్రిబుల్ ఐటీ లో చదివి కోర్సు పూర్తి చేసిన దాదాపు 200 మంది విద్యార్థులు ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా ధ్రవపత్రాలు అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ హరీష్ ను కోరారు ఎంపీ హరీష్ బాలయోగి స్పందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి విద్యార్థుల ఇబ్బందులను తీసుకువెళ్లి ధ్రవపత్రాలు వెంటనే అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఐటీ విద్యార్థులు ఏ సునీత బి వర్మ తదితరులు పాల్గొన్నారు

# అనంతలో 'అన్నదాత పోరు' పోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం,సెప్టెంబర్ 6 నవభూమి:** రైతన్నలకు తోడుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన చేపట్టనున్న 'అన్నదాత పోరు'కు సంబంధించి పోస్టర్లను వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణణాతీం. గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారు.అనంతపురం జిల్లాలో గత ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా తిరిగిరాలేదు. ప్రభుత్వం ఆదుకోలేదు. ఈ ఏడాది ప్రకృతి కరుణ లేదు.. ప్రభుత్వ సహకారం లేదు. ఫలితంగా రైతులు రోడ్డెక్కె పరిస్థితి వచ్చింది. విత్తనాల నుంచి సరైన సమయంలో ఎరువులు కూడా సరఫరా చేయలేని పరిస్థితి. బ్లాక్ మార్కెట్‌కు యూరియా తరలించారు.రూ.260 అమ్మాల్సిన యూరియా రూ.350 నుంచి రూ.400కు అమ్మే పరిస్థితి కల్పించారు. అనంతపురం జిల్లాలో 8.50 లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే సాగైంది 4.30 లక్షల ఎకరాలు మాత్రమే. గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని చెబుతున్నా ఇంకా యూరియా కొరత



వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు. డిస్ట్రిబ్యూటర్లే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించినా వారిపై చర్యలు శూన్యం.గత ఏడాది నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందజేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలపై రైతులు, ప్రతిపక్షాలు మాట్లాడితే జైళ్లో పెడతామని చెప్పడం దారుణం. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈనెల 9న తేదీన అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ర్యాలీలు చేసి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేస్తాం. అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి నగరంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేస్తాం.గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాలకు సంబంధించి గుంతకల్లులో ర్యాలీ చేసి గుంతకల్లు ఆర్డీఓకు వినతిపత్రం అందజేత.కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి కళ్యాణదుర్గంలో ర్యాలీ చేసి అక్కడ ఆర్డీఓకు వినతిపత్రాలు చేస్తాం.రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో జరిగే నిరసన ర్యాలీల్లో పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని కోరుతున్నాం.

### హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని

# అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

◆ ఆస్పత్రి అభివృద్ధి, పార్కింగ్, పరిశుభ్రత, డాక్టర్లు-సిబ్బంది అందుబాటుపై ప్రత్యేక దృష్టి

◆ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

◆ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి






**అనంతపురం సెప్టెంబర్ 06: నవభూమి:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పేర్కొన్నారు.శనివారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్పత్రిలోని ప్రతి విభాగాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని, రోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రోగులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. విధులయందు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేయని సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ అవసరాన్ని బట్టి కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, పార్కింగ్ వద్ద కూడా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసి రోగులకు ఆస్పత్రిలో లభించే సదుపాయాల సమాచారం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.బ్లడ్ బ్యాంక్‌లో రక్తనిధి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, రోగులకు అవసరమైన అన్ని మందులు ఆస్పత్రిలో నిల్వలో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆస్పత్రి ఓపి కేంద్రాల వద్ద వీడియో డిస్ప్లే బోర్డులు, షెడ్లు ఏర్పాటు చేయాలని, ఆస్పత్రిలో ఎలక్ట్రిక్ పనులు సక్రమంగా చేసి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతకు ముందు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపీ చీటీల విభాగాన్ని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ప్రారంభించారు.అనంతరం మీడియాతో కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ.. హిందూపురం ఆస్పత్రిలో రోగుల రద్దీ అధికంగా ఉంటుందని, ముఖ్యంగా సీజనల్ వ్యాధుల సమయంలో మరింత రోగులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ఆస్పత్రి పనులను స్ట్రీమ్‌లైన్ చేసి, మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిసెంబర్ నాటికి ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, డాక్టర్ల కొరతను తక్షణమే పరిష్కరించి రోగులకు సేవలందేలా చూస్తామని తెలిపారు.అనంతరం కలెక్టర్ ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పార్కింగ్ సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే హిందూపురంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్‌ను సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న ఇండోర్ షటిల్ స్టేడియం పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి.ఎస్. విద్యాసాగర్, బి. బాలాజీ, సి. అన్నపూర్ణ, శ్రీనివాస్ నాయుడు, వి. శ్రీదేవి, టి.ఎస్. ప్రభు కుమార్, బి. మధుసూదన్, ఎం. శ్రీదేవి, డీఎం అండ్ హెచ్ఓ ఫిరోజా బేగం, ఆస్పత్రి సూపరింటెండెంట్ సి. అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కొండలరావు పాలెంలో నూతన చర్చ్ దేవాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సతీమణి చింతమనేని రాధమ్మ

**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** పెదవేగి మండలం కొండలరావుపాలెం గ్రామంలోని నూతన చర్చి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీమణి చింతమనేని రాధమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.పెదవేగి మండలం కొండలరావుపాలెం



గ్రామంలో నూతనంగా నిర్మించిన కాథలిక్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చింతమనేని రాధమ్మ, ఏలూరు ఆర్సిఎం విచారణ పీఠం రెవరెండ్ ఫాదర్ పొలిమేర జయరావు ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండలరాయపాలెం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలడుగు నరసింహారావు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి





**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** వైఎస్సార్సీపీ కార్యకర్తలు , వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ పుట్లూరు మండలంలో పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించారు.అరకటవేముల గ్రామంలో వైసీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి భార్య అమరావతి అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.సూరేపల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్త నాగశేఖర్‌ను కలుసుకుని ధైర్యం చెప్పారు.ఓబులాపురం గ్రామానికి వెళ్లి జిల్లా కార్యదర్శి రమణా యాదవ్ తండ్రి కిష్టయ్యను పరామర్శించి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకున్నారు.కుమ్మనమలలో వినాయక చవితి నిమజ్జన సందర్భంగా గాయపడిన కార్యకర్తలు శ్రీనివాసులు, నాగార్జునలను కలిసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.వెంగన్నపల్లి గ్రామంలో బైక్ ప్రమాదంలో మరణించిన కార్యకర్త సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాఘవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మూలి వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'అన్నదాత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉష శ్రీ చరణ్



**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చినమంతూరు పంచాయతీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు బాసటగా సెప్టెంబర్ 9న జరగనున్న ఎరువుల బ్లాక్ మార్కెట్ పై "అన్నదాత పోరు"కార్యక్రమ పోస్టర్ల ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోరొద్దం మండల ప్రజా ప్రతినిధులు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీయంయన్ ఆసుపత్రిని సీజ్ చేసిన డియం హెచ్ఓ డా.ఈబీ దేవి

**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** అనంతపురం నగరంలోని రామచంద్ర నగర్ లో ఉన్న సీ యం యన్ ఆసుపత్రిలో గత మూడు రోజుల క్రితం అబార్షన్ చేయగ అది వికటించి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కు వెళుతూ మార్గ మధ్యంలో మరణించినట్టు బంధువులు తెలిపారు.పోస్ట్ మార్టం చేసినట్టు అలాగే గుత్తి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు అక్కడి పోలీస్ లు ద్వారా తెలిసింది.కొన్ని పత్రికలలో వార్తలు రావడంతో సమాచారం తెలుసుకున్న డీ యం హెచ్ ఓ డా ఈ బీ దేవి ఈ సంఘటనను సుమోటోగా తీసుకొని సంబంధిత రెవెన్యూ , పోలీస్ సిబ్బందితో కలిసి ఆసుపత్రిని తనికి చేసి విచారణ కోసం వెళ్లగా అప్పటికే గత మూడురోజులుగా ఆసుపత్రి మూసి వుంచినట్టు చుట్టు పక్కల షాపుల నిర్వాసితులు తెలుపడం జరిగింది. ఆసుపత్రి అనుమతి పొందిన మేనేజ్మెంట్ వారికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం తో తక్షణ చర్యగా నోటీస్ లు అతికించి మరో తాళం వేసి సీజ్ చేసినట్టు, అలాగే జరిగిన సంఘటన పై పూర్తి సమాచారం సేకరించి చట్ట పరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు .ఈ ఆసుపత్రి తనిఖీ లోడి యం ఎచ్ ఓ.డా .ఈ .బి .దేవి తో పాటు సంబంధిత వి ఆర్ ఓ నాగవేణి, పోలీస్ కానిస్టేబుల్ ప్రసాద్ నాయక్ , డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ ఈ ఓ.గంగాధర్,లీగల్ అడ్వైజర్ ఆశా రాణి పాల్గొన్నారు.



## అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ




**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** అనంతపురం నగరంలోని రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో యూరియా కొరత, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 9 న తారీఖున అనంతపురంలో నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించి అనంతపురము జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట రామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా అన్నదాత పోరు పోస్టరును ఆవిష్కరించారు .అనంతరం చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ రైతన్న కు అండగా, సాయంగా నిలబడిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ని, ప్రస్తుత ప్రభుత్వం రైతన్నకు ఏ విధంగా అండగా నిలబడక పోగా, యూరియా వంటి ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొనకుండా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా అందరికీ అన్నం పెట్టే రైతన్నను నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే రైతులకు అందవలసిన ప్రతి ఒక్క పథకాన్ని, సాయాన్ని కూటమి ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ నెల తొమ్మిదవ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించే "అన్నదాత పోరు– రైతన్నకు బాసటగా వై.యస్.ఆర్.సి.పి " కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు వసీం,డిప్యూటీ మేయర్లు దాసరి వాసంతి సాహిత్య జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా అధికార ప్రతినిధి చేనేత కృష్ణవేణి, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి అనుబంధ సంఘ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు హేలాపూరి ఇంజనీరింగ్ కాలేజీలో అంటే విశాఖ బీట్ ఆఫీసర్ పరీక్షలు



**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** హేలాపురి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు కాలేజీ, గోపన్నపాలెం నందు రేపు నిర్వహించు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ టెస్ట్ లు 600 మంది హాజరు కాగలరని, సదరు పరీక్షా కేంద్రమును దెందులూరు తహసిల్దార్ బత్తుల సుమతి దెందులూరు వారు ఈరోజు అనగా ది: 06.09.2025 తేదిన పరిశీలించి, పరీక్షల నిర్వహణ పై తగు సూచనలు సలహాలు ఇచ్చియున్నారు.

## మాడుగులలో రైతులకు యూరియా



**మాడుగుల సెప్టెంబర్ 7 నవభూమి:** మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మండల ప్రత్యేక అధికారి శివ ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని కేజే పురం లో 10 టన్నులు,సత్యవరం లో 10 టన్నులు,జేడి పేట లో 10 టన్నులు,మాడుగుల లో 10 టన్నుల యూరియా ను సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు.ఇప్పటివరకు 20 టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,ప్రతి రైతుకు ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆయన తెలిపారు.

## ఏలూరు జిల్లా డ్వామా ఫైనాన్స్ మేనేజర్‌గా దెందులూరు ఎంపీడీవో కే శ్రీదేవికి పదోన్నతి



**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** దెందులూరు ఎంపీడీవోగా పనిచేస్తున్న కంతేటి శ్రీదేవికి పదోన్నతి లభించింది. ఏలూరు జిల్లా వామ ఫైనాన్స్ మేనేజర్ గా ప్రభుత్వం దెందులూరు ఎంపీడీవో కంతేటి శ్రీదేవికి పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా పలువురు దెందులూరు ఎంపీడీవో శ్రీదేవికి పదోన్నతి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దెందులూరు మండలానికి 47 టన్నుల యూరియా సరఫరా



**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** రైతులకు యూరియా కొరత లేకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దెందులూరు మండలానికి 47 టన్నుల యూరియా సరదా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమారి వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు అన్నారు. శనివారం దెందులూరు మండలం కొవ్వలి సొసైటీలో ఎరువులను సొసైటీ ఆడిటర్ బాబుతో కలిసి వ్యవసాయ శాఖ ఏడి అనిల్ కుమారి వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాస రాజులతో కలిసి పరిశీలించారు. సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు వెలమాటి అనిల్ కుమార్ ఉన్నారు. దెందులూరు లో సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరితో కలిసి ఎరువులు గోడౌను పరిశీలించారు. రామారావు గూడెం తదితర గ్రామాల్లో ఎరువులను అధికారులు పరిశీలించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను వేగంగా పంపిణీ చేయండి

### దెందులూరు తాసిల్దార్ సుమతి ఆదేశం

**దెందులూరు సెప్టెంబర్ 6 నవభూమి :** దెందులూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీలు పరిధిలో గ్రామ రెవెన్యూ అధికారులు నూతన ప్రభుత్వం అందించిన స్మార్ట్ రేషన్ కార్డులను తప్పనిసరిగా వేగంగా పంపిణీ చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులను దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి గ్రామ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం దెందులూరు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అంతర్వేది శ్రీనివాసరావు గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులపై సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు



### హెచ్ఐవిపై అవగాహన కొరకు

# మారథాన్ రెడ్ రన్ నిర్వహణ





**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నిమిత్తం మండలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అనుమతితో అనంతపురం జిల్లాలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన 5 కిలో మీటర్ల మారథాన్ రెడ్ రన్ కార్యక్రమాన్ని ఆర్ట్స్ కళాశాల వద్ద జిల్లా రెవెన్యూ అధికారి మలోల పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కాలేజి యువతలో హెచ్.ఐ.వి., సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ లోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఈ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మారథాన్ పరుగు పందెంలో విజేతలకు డిఆర్ఓ మలోల డిఎంహెచ్వోప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మలోల మాట్లాడుతూ యువత హెచ్.ఐ.వి. పట్ల అవగాహనతో మెలగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లతో జీవించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడాకారులు, ప్రతిరోజూ వ్యాయామం చేసే వారు విద్యా సంబంధ విషయాలలో కూడా మెరుగ్గా రాణించగలుగుతారని, అందుకు తానే ఉదాహరణ అని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. నియంత్రణకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, హెచ్.ఐ.వి. నియంత్రణలో యువత పాత్ర కీలకమని, భవిష్యత్తులో ఎవరూ హెచ్.ఐ.వి. కి గురి కాకూడదు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి అంటే యువత బాధ్యతాయుతంగా మెలగాలని తెలిపారు.జిల్లా లెప్రసి, ఎయిడ్స్ క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఈ మారథాన్ పరుగు పందెంలో విజేతలైన విద్యార్థులకు ప్రథమ బహుమతి 10,000 రూపాయలు, ద్వితీయ బహుమతి 7,000 రూపాయల చొప్పున త్వరలో అందచేయటం జరుగుతుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు వీరిని ప్రభుత్వ ఖర్చులతో పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ రమణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్, ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ మరియు జువాలజి అధ్యాపకులు గిరిధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ కోచ్ మంజుల వారి సిబ్బంది, ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది మురళి, నారాయణ స్వామి,రీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కిష్టప్ప, ఎయిడ్స్ నియంత్రణలో సేవలందించే ప్రాజెక్టు మేనేజర్లు, సిబ్బంది, చైల్డ్ ఫండ్ ఇండియా డీ పి ఆర్ అనంత నెట్వర్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మారథాన్ విజేతల వివరాలు:పురుషుల విభాగం లో ఎస్ ఎస్ బి యన్ డిగ్రీ కళాశాలలో బి.కాం. మూడవ సంవత్సరం చదువుతున్న చంద్ర శేఖర్ మొదటి స్థానం, ఆర్ట్స్ కళాశాలలో బి.కాం. మూడవ సంవత్సరం చదువుతున్న అనిల్ కుమార్ యాదవ్ రెండవ స్థానం లో నిలచారు.మహిళా విభాగంలో డి. సాజిదా మొదటి స్థానం, ఎస్ ఎస్ బి యన్ కళాశాల విద్యార్థిని పి. రజినీ రెండవ స్థానం సాధించారు. ?

### 10న అనంతలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

# సూపర్ సక్సస్ చేద్దాం


- నియోజవర్గ సీఎం సభ సమన్వయకర్త తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ
- పుట్టపర్తి నియోజవర్గం నుంచి భారీ ఎత్తున జనం తరలి రావాలి
- కూటమి పార్టీల కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు



**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** అనంతపురంలో 10న జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ సభను సూపర్ సక్సెస్ చేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,నియోజవర్గ సీఎం పర్యటన సమన్వయ కర్త తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ కూటమి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బీజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఈ నెల 10న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సక్సెస్ సభకు అనంత జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయాలని కోరుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాయలసీమ జిల్లాల్లోని అనంతపురంలో ఈనెల 10న కూటమి పార్టీల ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ సభను సూపర్ హిట్ చేద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 మాసాలు పూర్తిచేసుకుని సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపే విధంగా అనంతలో జరిగే ముఖ్యమంత్రి సభతో పక్కన ఉన్న పులివెందుల ఎమ్మెల్యే వైసీపీ అధినేత జగన్ వెన్నులో వణుకు పుట్టేలా భారీ ఎత్తున జనం సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కూటమి పార్టీల తరపున కార్యకర్తలు తరలివచ్చి ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రంలో రాబోతున్నాయని ఆ ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి పార్టీల అభ్యర్థులే గెలుపొందేలా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎక్కువసార్లు ప్రజా గళం విప్పిన ఎమ్మెల్యే పల్లె సింధూరను తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఎమ్మెల్యేను గెలిపించుకోవడం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గానికి సీఎం పర్యట సందర్భంగా విచ్చేసిన సమన్వయకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పుష్పగుచ్చం అందించి సత్యసాయి బాబా మెమెంటో ను బహుకరించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పుట్టపర్తి నియోజకవర్గం పరిశీలకులు బచ్చల పుల్లయ్య, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్, ఏపీ కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరన్, రాష్ట్ర డైరెక్టర్లు కాలే నాయక్ ,యశోద రాయుడు , శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్లు పోయే రామాంజనేయులు జయచంద్ర రామకృష్ణ ,వలిపి శ్రీనివాసులు, మల్ రెడ్డి, విజయకుమార్, గోపాల్ రెడ్డి, మైలే శంకర్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఎల్ఐసి నరసింహులు , బిజెపి జిల్లా నాయకులు కొండమరాజు లాయర్ హరికృష్ణ ,జ్యోతి ప్రసాద్ ,సుదర్శన్ , శరత్ కుమార్ రెడ్డి ,సునీల్ వైట్ల, ఉత్తమ్ రెడ్డి మేకల శీన సురేంద్ర బాలగంగాధర్ ,జనసేన నాయకులు సతీష్, కూటమి పార్టీల సింగల్ విండో అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, స్థానిక కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల బతుకుల్లో మార్పు లేదు

### పవన్ కల్యాణ్ మాటల్లో నిజాయితీ లేదు:సిపిఎం



**మాడుగుల సెప్టెంబర్ 7 నవభూమి:** గిరిజన బ్రతుకుల్లో మార్పు లేదు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటల్లో నిజాయితీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవరాపల్లి మండలం బోడిగరువు నెరెళ్ళ పూడి,రోడ్డు పూర్తిగా కోట్టుకు పోయిందని తెలిపారు,దింతో గిరిజనులు జనజీవనం స్తాంబించి నిత్యావసర వస్తువులు ముసలి వారు చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు వి,మాడుగుల మండలం అజయపురం గ్రామానికి చేందిన పివిటిజి ఆదివాసీ మహిళ కూలి పనికి వెళ్లి గిరిజనులు శ్రమదానంతో కర్రలతో నిర్మించుకున్న వంతెన దాటబోయి కాలు జారీ గెడ్డలో పడి చని పోయిందన్నారు అజయపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేక సార్లు గిరిజనులు ప్రభుత్వానికి అదికారులకు మొర పెట్టుకున్న పట్టించు కోకుండా ఆదివాసీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేసారని దాని పలితంగానె మచ్చమ్మ చని పోయిందని ,తెలిపారు దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు,ప్రభుత్వ నిర్లక్షయానికి గిరిజనులు ప్రాణాలు పోగోట్టు కుంటున్నారని తెలిపారు,శంకరం పంచాయతీలో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు కోత్తవలస. వెలగలపాడు. గోప్పూరు. తాడివలస.రాయిపాలెం. రాజంపేట. మామిడిపాలెం. గ్రామాలకు గతంలోనే 9,20 లక్షలతో రోడ్లు మంజూరు చేసి కోంత మేరకు పనులు చేసి రోడ్లు వేయకుండా అసంపూర్తిగా వదలి పెట్టె సారని తెలిపారు దీని పలితంగానె కోత్తవలస తాడివలస కోత్తవలస బ్రిడ్జిలు నిర్మించక పోవడంతో గత సంవత్సరం అనారోగ్యంతో కోత్తవలస గెడ్డ దాటలెక గెడ్డలోనె చీమల కోండలరావు అనే గిరిజన యువకుడు మరనించారని తెలిపారు తరాలు మారిన తాతలు మారిన 79 ఎళ్ళు స్వతంత్ర భారతంలో గిరిజనులు తలరాతలు మాత్రం మారడం లెదన్నారు మాడుగుల మండల కేంద్రానికి ఐదు కిలోమీటార్లు దూరంలో ఉన్న చిన్ని పాటి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించక పోవడం దుర్మార్గ మన్నారు,కూటమి ప్రభుత్వ అదికారం లోకి వచ్చిన తరువాత పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతంలో తిరిగి ప్రతి గిరిజన గ్రామానికి రోడ్లు సౌకర్యం కల్పిస్తామని గిరిజనులు బ్రతుకుల్లో వెలుగులు నింపు తామని ప్రతిజ్ఞ చేసారని తెలిపారు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిన పనులకు బిల్లులు లేవని కోత్త గ్రామాలకు రోడ్లు లేవని తెలిపారు పవన్ కల్యాణ్ మాటల్లో పూర్తిగా నిజాయితీ కోర వడిందని తెలిపారు ఇప్పటికైనా బోడిగరువు నెరెళ్ళపూడి అజయపురం తోపాటు శంకరం పంచాయతీ లో ఎడు గ్రామాలకు గ్రామాలకు రోడ్లు బ్రిడ్జిలు నిర్మించి గిరిజనులు ప్రాణాలు కాపాడాలని వెంకన్న కోరారు అజయపురం గ్రామంలో చనిపోయిన మచ్చమ్మ మరణానికి ప్రభుత్వమే పూర్తి బాద్యత వహించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

## శభాష్.. మీ పని తీరు బాగుంది




**అనంతపురం,సెప్టెంబర్ 6: నవభూమి:**విధి నిర్వహణలో మీ పని తీరు అద్భుతం. ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా సేవలు అందించండి అంటూ.. అనంత మిల్క్ బ్యాంక్ డైటీషియన్లు బోయ సాయిపల్లవి, రాయచూరు రాజేశ్వరి, కౌన్సెలర్ డా.రాధను ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్.ఎం.ఓ రామకృష్ణ, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జుల హేమలత అభినందించారు. జాతీయ పోషకాహార వారోత్సవాలలో భాగంగా అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అనంత మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ అధ్యక్షత వహించగా.. పైన పేర్కొన్న వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతతో పాటు గర్భిణులు, బాలింతలు, శిశు వులు, ఎదిగే పిల్లలకు ఎటువంటి ఆహారం అందించాలనే అంశాలను డైటీషియన్లు సాయిపల్లవి, రాజేశ్వరి, రాధ చక్కగా వివరించారు. అందుబాటులో అతి చౌకగా లభించే పండ్లు, కూరగాయల సేకరణ, వాడకం గురించి విద్యార్థులకు తెలిపారు. అనంతలో మిల్క్ బ్యాంక్ ఏర్పాటు ఆవశ్యకతను అర్థమయ్యేలా వివరిస్తూ, మిల్క్ బ్యాంక్ కు రోజు రోజుకూ లభిస్తున్న ఆదరణ, మిగులు పాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన, వస్తున్న తల్లుల గురించి తెలియజేశారు. పేపర్ ప్రజంటేషన్ గురించి తెలియజేస్తూ.. పాలు లేని తల్లులు, శిశువుల ఇబ్బందులు, మిగులు పాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను తాము తల్లులకు అవగాహన కల్పిస్తున్న తీరు గురించి అద్భుతంగా తెలియజేశారు. వారిని సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్.ఎం.ఓ రామకృష్ణ, డిప్యూటీ ఆర్.ఎం.ఓ గుజ్జుల హేమలత, మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ అభినందించారు. మిల్క్ బ్యాంక్ విజయవంతంగా అమలుకు కారకులైన సాయిపల్లవి, రాజేశ్వరి, రాధను అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలు అందించారు. మిల్క్ బ్యాంక్ సుకన్య, ల్యాబ్ టెక్నీషియన్లు షాహిద్ ఖాన్, పూర్ణిమ, సైకియాట్రిక్ రవి, సిబ్బంది షాహిద, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసేవ సమతి,బలిజ సంఘం ఆధ్వర్యంలో చిత్ర పటాలకు పాలాభిషేకం



**కాశినాయన సెప్టెంబర్ 06 (నవభూమి):** పోరుమామిళ్ళ పట్టణానికి చెందిన నారిసెట్టి సుప్రజాకు బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ప్రకటించిన తరుణంలో భాగంగా పోరుమామిళ్లలోని శ్రీ రాయలసేవ సమితి, బలిజ సంఘీయులు అందరూ కలిసి మన భారత దేశపు ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ చిత్ర పటాలకు శనివారం పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గాజుల వెంకటసుబ్బయ్య మరియు పొన్నే బోయిన నరేష్ బాబు మాట్లాడుతూ మా సామాజిక వర్గంలోని ఆడపడుచుకు ప్రాధాన్యం ఇచ్చినందుకు బానసంచాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర బిజెపి టిడిపి , జనసేన ,కూటమి ప్రభుత్వానికి అలాగే కడప జిల్లా కూటమి నాయకులకు, బద్వేల్ నియోజకవర్గం కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసేవా సమితి అధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య ,కోశాధికారి నరేష్ బాబు సెక్రెటరీ బాలచంద్ర, చెన్నం శెట్టి సుబ్బరాయుడు, బలిజ కుటుంబ సభ్యులు కూటమి నాయకులు అందరూ పాల్గొనమైనది.

## మాజీమంత్రి నివాసానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవిత

**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** అనంతపురం రుద్రంపేట సమీపంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి శనివారం రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా విచ్చేశారు. పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి సవిత ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి వైరల్ ఫీవర్ వచ్చి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రినీ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఇంటికి విచ్చేసిన రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత కు ఆడ పడుచు ఇంటికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పసుపు కుంకుమ సారే బహుకరించి సత్కరించారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు సామకోటి ఆదినారాయణ జనసేన నాయకులు శివప్రసాద్ అబ్దుల్లా, సింగల్ విండో అధ్యక్షులు ముమ్మినేని వెంకట రాముడు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomidaily.com
7 | విజయవాడ
ఆదివారం
07 । సెప్టెంబర్ । 2025

## ఘనంగా పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులతో కలసి ఎంతో ఘనంగా జరుపుకున్నారు. అనంతపురంలోని పల్లె నివాసంలో యువ కిశోరం శ్రీబాలాజీ విద్యాసంస్థలు, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మ దిన వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కుమారుడు వియాన్,కుమార్తె వన్యా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ ను డైనమిక్ లీడర్ పల్లె కిషోర్ రెడ్డి కట్ చేశారు. అంతకు ముందుగా తన తండ్రి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి.అనంతరం పల్లె కిషోర్ రెడ్డికి ఆయన సతీమణి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మామ కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి,అత్త సౌభాగ్య రాణి లు కేక్ తినిపించారు. పల్లె కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ,సిబ్బంది పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డికి కళాశాల స్పెషలాఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్స్ సుబ్బారావు మన్మధేశ్వర్ రెడ్డి, బండి రమేష్ బాబు,అనురాగ్ , నటశేఖర్ ,ధనుంజయ రెడ్డి, మనోహర్ రెడ్డి ,శర్మ, రఘు, కొండారెడ్డి ,భాషా ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని కలసిన తులసి కుమారి



**బాపట్ల - నవభూమి :** జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్,పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనను తూర్పు సత్రం చైర్మన్‌గా నియమించిన సందర్భంగా అయను కలవడం జరిగింది.ఆమెతో పాటు కర్లపాలెం మండల అధ్యక్షులు మార్కెట్ యార్డు డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ,కారుమూరి అంజనేష్,తిరుమలశెట్టి దయసాగర్ తదితరులు పాల్గొన్నారు.


## పేకాట స్థావరాలపై ఎస్సై రవీంద్ర మెరుపు దాడి



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండల పరిధిలోని రాళ్ళ చెరువు వద్ద పేకాట స్థావరాలపై మెరుపు దాడిచేసి అక్కడ పేకాట ఆడుతున్న 5మందిని ఎస్సై రవీంద్ర అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.7100 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదుచేసినట్లుగా ఎస్సై రవీంద్ర తెలిపారు.మండలపరిధిలో ఎవరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షించమని ఎస్సై రవీంద్ర అన్నారు.

## మెడికల్ కళాశాలలను ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలన్న నిర్ణయం విరమించుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి**



**బాపట్ల - నవభూమి :** మెడికల్ కళాశాలలను ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలన్న నిర్ణయం విరమించు కోవాలని మాజీ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి అన్నారు.మెడికల్ కళాశాలలను ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సమర్థనీయం కాదని విమర్శించారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సిందని సూచించారు.ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలలు స్థాపన పేరుతో ప్రభుత్వం మరో భారీ కుంభకోణానికి శ్రీకారం చుట్టబోతుందని రఘుపతి ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య మరింత అందనంత దూరమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వైద్య విద్య ప్రైవేటు చేతుల్లో ఉండటంతో సాధారణ కుటుంబాలపై పెద్ద భారమైందని, ఇప్పుడు ప్రభుత్వమే ఈ ధోరణిని ప్రోత్సహించడం తగదని అయన పేర్కొన్నారు.అన్ని వర్గాల విద్యార్థులు సమానంగా అవకాశాలు పొందేలా ప్రభుత్వ రంగంలోనే కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అన్ని అనుమతులతోటి చరిత్రలో మొదటిసారి గా వైద్య కళాశాలలు ప్రజల కోసం తీసుకొస్తే, వీటినే నిర్మించలేని వారు, రాజధానిని ఎలా నిర్మించగలరు అని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.ఎంతో ఉన్నత ఆశయంతో జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల ని బాపట్ల కు తీసుకువస్తే, దానిని నేడు ప్రయివేటు వారికి దారదత్తం చేసే స్థితిని బాపట్ల ప్రజానీకం వ్యతిరేకిస్తున్నారని, అవసరమైతే న్యాయ స్థానంలో నైనా ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వ నిర్ణయం పై సవాలు చేస్తామని అన్నారు.ఈ విషయంలో బాపట్ల లో వున్న అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు,చేజర్ల నారాయణరెడ్డి, మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా దుర్గాప్రసాద్ శాస్త్రి

**బాపట్ల - నవభూమి :** పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పురోహితులు చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రికి రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జట్టా శ్రీనివాసరావు, అల్లం గోపి, పల్లం సరోజిని, జీవన్, కూచిపూడి ఝాన్సీ రాణి , నజ్మజ, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పొదుపు లోన్ కావాలంటే
# ముడుపులు చెల్లించాల్సిందే

- వెలుగు కార్యాలయంలో ఆమె అంటే వెలుగు అధికారులకు భయమేలా..!?
- ఆనిమేటర్ వద్దే..వద్దు...!
- 3లక్షల నిధులు స్వాహా...!?



**కాశినాయన సెప్టెంబర్ 06 (నవభూమి):** మహిళలు తినీ తినక ఆరుగాలం కష్టించి రూపాయ రూపాయ కూడబె ట్టుకొని చేసుకున్న పొదుపు డబ్బులు ఆనిమేటర్ గాపనిచేస్తున్న బీబీచాం ద్, దాదాపు 3లక్షలరూపాయలుస్వాహా చేసి, బెదిరిస్తున్న ఆమెపై వెలుగు అధికారులుచర్యలుతీసుకునేసాహసం చేయలేక పోతున్నారని పొదుపు గ్రూపు సభ్యులు, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ మొగల్ చిన్న రంతుల్లామండిపడ్డారు. పోరుమామిళ్ల పట్టణంలోని చితానందనగర్‌లో ఉన్న చామం తి డ్వాక్రాగ్రూపుసభ్యులు గత20సంవత్సరాలుగా పొదుపుచేసుకుంటూ సభ్యులుగా ఉంటున్నారు. గ్రూపు సభ్యులతో నెలవారీ మీటింగ్ లుపెట్టి, పొదుపుకట్టించి, జమ,లోన్లు లెక్కలు రికార్డులను రాసి సకాలంలో బ్యాంకు లోన్లు ఇప్పించాల్సిన బాధ్యత వెలుగు ఆనిమేటర్లకు ఉంటుంది. గ్రూపుల్లోఎక్కుమంది నిరక్షరాస్యతకలిగి ఉండటాన్ని ఆసరాగాచేసుకొనిపొదుపుడబ్బులు దాదాపు 3లక్షల రూపాయలు గుట్టుచప్పుడు కాకుండా స్వాహా చేశారన్నారు.ఆమెపై చర్యలు తీసు కోవాలని గత నాలుగు నెలలుగా ఆమెపైచర్యలుతీసుకోవాలనిఏపీఎం కు విన్నవించిన నామమాత్రం గా నైనా చర్యలు తీసుకోలేదన్నారు. స్వాహా చేసిన డబ్బులు కనీసం రికరిచేసే ధైర్యంవారు చేయలేకపోతు న్నారన్నారు. కనీసం కొత్తవారినైనా ఆనిమేటర్ గానియమించాలని కోరినా ఇంచార్జిలతో సరిపెట్టుకొంటున్నారు. గతంలో రంగసముద్రంఆనిమేట ర్ గా పనిచేస్తూ డబ్బులు స్వాహా చేసిన హసీనాపై డబ్బులు రికరిచేసే వరకు వెంటపడ్డారు.అదేవిధంగా అకౌంటెడ్ గా ఉన్న గురప్ప డబ్బు లు స్వాహా చేశారని పోలీసులు కేసులు పెట్టి ఉద్యోగం నుండి తొల గించారు.మరి ఈమెపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఆమె కు వీరికి ఉన్న లావాదేవీలు ఏమిటని ప్రశ్నించారు.అదేవిధంగా 2018-19 సంవత్సరం కు వడ్డీ డబ్బులు ప్రభుత్వం వెనక్కి ఇచ్చిందని, అది ఏ రూపంలోగ్రూపు సభ్యులకు చేరిందో ఇంతవరకు ఎవరికి తెలియడం లేదన్నారు. జనాల్ని మోసం చేసేవారినిఎందుకు వెనకే సుకొస్తున్నారని ప్రశ్నించారు. గ్రూపు ల్లో ఉన్న మేమంతా తొలగించాలని కోరినా,ఐద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి కూడా లెటర్ ఇచ్చిన చర్యలు తీసుకోకపోవడాని కి కారణం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఈవిషయం లో సంబం దం లేని సిసి పిచ్చయ్య అన్నింటిలో తలదూర్చి,.పక్కదారిపట్టిస్తున్నారని మండిపడ్డారు.ఏపీఎం వీరాంజనేయులును. వివరణ కోరితే ఇది నాకు సంబందం లేదని, ప్రశాంతంగాఉండేందుకు పోరుమామిళ్ల కు వస్తే మీకు అన్నిసమాధానంచెప్పాలా, మీరెవ్వరు అడిగేందుకు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. క్రమం తప్ప కుండా ప్రతి నెల చెల్లిస్తూ తీసుకున్న లోను మొత్తం చెల్లిస్తూ ఉన్నాము. మేముతీసుకున్నలోను పూర్తిగాచెల్లించి ఐదు నెలలు కావస్తున్న మరలా లోను తీసు కునేందుకు డ్వాక్రా గ్రూప్ యానిమేటర్ 3వేలుముదు పు చెల్లిస్తే తప్ప లోనుకు అప్లై చే యననిఅంటున్నారని గ్రూపుసభ్యులుతెలిపారు. మీరుఅడిగినడబ్బులు ఇస్తామన్న కూడా మాకు లోన్ అప్లై చేయకుండా మీఫైలును కడపకు పంపించాము ఇంకారాలేదుఅంటూ సాకులు చెబుతూ ఫోన్ చేసినా సరైన సమాధానము చెప్పకుండా మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆనిమేటర్ ను మార్చి కొత్తవారిని నియమించి మా సమస్యలుపరిష్కరించాలనిలేకుంటే వెలుగు కార్యాలయం ఎదుట ఆందోళన కు దిగుతామని హెచ్చ రించారు.

### నమస్తేని సద్వినియోగం చేసుకోండి
# ఆత్మగౌరవంతో జీవించండి

**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 6:** ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రాంగణం లో కేంద్రం ప్రభుత్వం అమలు పరుస్తున్న "నమస్తే " (నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజడ్ శానిటేటున్ ఎకో సిస్టమ్ ) ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం కి 100 మంది పారిశుధ్య కార్మికులు ఎస్ హెచ్ జి రిసోర్స్ పర్సన్ లు. సచివాలయ సిబ్బంది, హాజరు అయ్యారు,కార్యక్రమం లో ముఖ్యఅతిథి గా మునిసిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమస్తే టీమ్ ను కేంద్ర.రాష్ట్రాలు సంయుక్తంగా అమలు పరుస్తూ మున్సిపాలిటీ లో మమ్ములను భాగస్వాములను చేసి ఆత్మకూరు అర్బన్ పరిధి లోని వేస్ట్ బెగ్గర్స్ ను గుర్తించి ప్రతి సభ్యునికి గుర్తింపు కార్డు లు ఇచ్చే విధంగా వారి జీవనోపాదులు మెరుగు పరుస్తామని చెప్పారు. షేక్ సర్దార్ వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన నమస్తే అవగహన కార్యక్రమంని వివరించడం జరిగింది. మునిసిపల్ పరిధిలో చెత్త ఏరుకొనే వారికి డంపింగ్ యార్డ్ లో పని చేసేవారికి శానిటరీ వర్కర్స్ కి చిక్కు వెంట్రుకలు సేకరించేవారికి నమస్తే పథకం పై నవజీవన్ స్వచ్చంద సంస్థ (ఆర్ ఓ) స్టేట్ కోఆర్డినేటర్ మారుతి ప్రసాద్ నమస్తే పథకం ఆత్మకూరు నవజీవన్ స్వచంద సంస్థ కో ఆర్డినేటర్ వాగాల శ్రీహరి, పి.కృష్ణ పై కార్యక్రమంలో పొందే ఉచిత పథకాలు గురించి వివరించారు. ఈ పథకం లో ప్రతి ఒక్కరు తమ పేర్లును నమోదు చేసుకొని కేంద్రం ప్రభుత్వం ద్వారా నమస్తే పోగ్రామ్ లో వచ్చే ఆరోగ్య భీమా ( ఆయుష్మాన్ భారత్) పథకం 5లక్షలు , పిల్లలు కు స్కాలషిప్, పొదుపు గ్రూప్ లకు బ్యాంకు రుణాలు, పి ఎం ఎస్ యు వై పథకం ద్వారా వాహన సదుపాయలు వీటియందు సబ్సిడీ లు గురించి తెలియజేసారు వీటి తో పాటు పి పి ఈ కిట్స్ ఈ ఎస్ హెచ్ ఆర్ ఏ ఎం కార్డు ద్వారా 60 సంవత్సరం లు పైబడిన వారికీ పెంక్షన్ వివరాలు తెలియజేసారు. నమస్తే పథకం గురించి నమస్తే పథకం లో నమోదు కు వేస్ట్ పికర్స్ అందరు విధిగా ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కు ఏదో ఒక్క మొబైల్ నెంబర్ లింక్ కలిగి ఉండలి అని , ఏదో బ్యాంకు అకౌంట్ కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులు అని చెప్పడం జరిగింది. నమస్తే పథకం ని పరిశుద్ధ కార్మికులు అందరూ తమ పేర్లు నమోదు చేసుకొని తమ చుట్టూ ప్రక్కల పరిశుది కార్మికులు తెలియజేసి వారిని విధిగా నమోదు చేయించాలి అన్నారు. . ఈ పథకం లో మొబైల్ లింక్ లో సమస్య లు ఉన్నా బ్యాంకు అకౌంట్ లేక పోయిన ఏదయినా సమస్య లు ఉన్నా తమ దృష్టి కి తీసుకొస్తే పరిష్కరిస్తాము అని తెలియజేస్తూ ఈ పథకం ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొగలరని తెలియజేసారు.ఆత్మకూరు శానిటరీ ఇన్స్పెక్టర్ శిరీష. ఏఈలు లు. సచివాలయ అడ్మిన్ లు. మేస్త్రి శ్రీను. ఆత్మకూరు నమస్తే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నాయబ్ రసూల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం

- బ్రాహ్మణ సేవ సంఘాల సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుడ్లదోన వాసుదేవరావు
- బ్రాహ్మణ సేవ సంఘాల సమితి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



**నెల్లూరు,సెప్టెంబర్ 6,(నవభూమి)::** భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ సేవలు చిరస్మరణీయమని బ్రాహ్మణ సేవ సంఘాల సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుడ్లదోన వాసుదేవరావు కొనియాడారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణ సేవ సంఘాల సమితి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ట్రంకురోడ్డు తిప్పరాజు వెంకట సుబ్బయ్య కళ్యాణ సదన్ లో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకున్నారు.గురుపూజోత్సవం సందర్భంగా 25 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి.. ప్రశంసా పత్రాలతో పాటు పాటు మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ లలిత భరద్వాజ దత్త పీఠాధిపతి బ్రహ్మ శ్రీశ్రీశ్రీ రామాయణం మహేశ్ స్వామికి శాలువాతో ఘనంగా సత్కరించారు. బ్రాహ్మణ సేవ సంఘాల సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుడ్లదోన వాసుదేవరావు మాట్లాడుతూ విశిష్ట తత్వవేత్త,విద్యావేత్త, రాజనీతిజ్ఞుడిగా భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు.ఆయన చేసిన బోధనలు,విద్యారంగంలో ఆయన చేసిన కృషి, వినయంతో కూడిన స్వభావం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గురుపూజోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవ సంఘాల సమితి నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేవల్ నారాయణ,సెక్రెటరీ డి రమేష్, కోశాధికారి ఆర్ మణిశంకర్, సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సర్వేపల్లి శివకుమార్,కార్యదర్శి సర్వేపల్లి సతీష్ చంద్ర, కోశాధికారి టి బాలకృష్ణ మూర్తి,బ్రాహ్మణ సేవ సంఘాల సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీమంత్రి నివాసానికి విచ్చేసిన
# రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవిత

**అనంతపురం సెప్టెంబర్ 06 నవభూమి:** అనంతపురం రుద్రంపేట సమీపంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి శనివారం రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా విచ్చేశారు. పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి సవిత ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి వైరల్ ఫీవర్ వచ్చి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రినీ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఇంటికి విచ్చేసిన రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత కు ఆడ పడుచు ఇంటికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పసుపు కుంకుమ సారె బహుకరించి సత్కరించారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు సామకోటి ఆదినారాయణ జనసేన నాయకులు శివప్రసాద్ అబ్దుల్లా, సింగల్ విండో అధ్యక్షులు ముమ్మినేని వెంకట రాముడు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సాగు భూమి సామర్థ్యం మేరకు రైతులకు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలి



**బాపట్ల - నవభూమి :** సాగు భూమి సామర్థ్యం మేరకు రైతులకు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.యూరియా వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. రైతులకు యూరియా కొరత రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.నియమితుల్కెన ఎన్ఫోర్స్మెంట్ టీంలోని అధికారులంతా క్షేత్రస్థాయిలో పక్కాగా విధులు నిర్వహించాలన్నారు.మండల,గ్రామస్థాయిలోని వ్యవసాయ శాఖ అధికారులు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు.గత ఏడాది జిల్లాలో 88 వేల హెక్టార్లలో వరి పంటలు సాగు చేయగా,ప్రస్తుతం 90 వేల హెక్టార్లకు వరి సాగు పెరిగిందన్నారు.ఈ సంవత్సరం ఆగస్టు,సెప్టెంబర్ నెలలలో 2.24 లక్షల ఎకరాలలో రైతులు వరి సాగు ప్రారంభించినట్లు తెలిపారు.పంటల సాగును దృష్టిలో ఉంచుకుని 20వేల టన్నుల యూరియా కావాలని అంచనా వేశామన్నారు.ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు 21,609 టన్నుల యూరియా జిల్లాకు విడుదల అయిందన్నారు. వాటిని అన్ని గ్రామాలలోని రైతులకు పంపిణీ చేశామన్నారు.రేపల్లె వ్యవసాయశాఖ ఏడి పరిధిలో 1.20 లక్షల ఎకరాలు వరి పంట సాగు ప్రారంభం కాగా,5,660 టన్నుల యూరియా రైతులకు చేరాయన్నారు.బాపట్ల వ్యవసాయశాఖ ఏడి పరిధిలో 1.25 లక్షల ఎకరాల వరి పంట సాగు చేపట్టే అవకాశం ఉన్నందున 4,576 టన్నుల యూరియాను రైతులకు ఇచ్చామన్నారు.చీరాల,పర్చూరు,అద్దంకి వ్యవసాయశాఖ ఏడిల పరిధిలో వరి పంట తక్కువగా సాగవుతున్నట్లు వివరించారు.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధీనంలో 230 టన్నుల యూరియా, డిసిఎంఎస్ వద్ద 500 టన్నులు, సహకార శాఖ వారి వద్ద 530 టన్నులు అందుబాటులో ఉందన్నారు.రైతులకు సరిపడా యూరియా అందుబాటులోనే ఉందని,ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. అధిక మోతాదులో వేస్తే కలిగే నష్టాలను రైతులకు వివరించాలన్నారు.అన్ని గ్రామాలలో టాం టాం వేయించాలన్నారు.క్షేత్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.అవగాహన లేకుండా యూరియా వాడరాదన్నారు. యూరియా కొరత లేదనే విషయాన్ని రైతులకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,వ్యవసాయశాఖ అధికారి అన్నపూర్ణ,డిసిఓ శ్యాంసన్,మార్క్ఫెడ్ జిఎం కరుణశ్రీ,వ్యవసాయ శాఖ ఏడీలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే వేగేశన




**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొని సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.కమిటీ సభ్యులు పేర్లు ఇక్కుర్తి చక్రపాణి,పంద్రబోయిన నాగేశ్వరమ్మ, దామర్ల జ్యోతి,తలపల పోలమ్మ,మాచవరపు సుబ్బారావు,ఓగేటి ప్రణవమూర్తి,ఏపూరి రమేష్,ఏలూరి నాగేశ్వరరావు,చదలవాడ లక్ష్మీ తిరుపతమ్మ ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ,బీజేపీ నాయకులు పరిమి సాయిబాబు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఇద్దరు దుర్మరణం

**బాపట్ల - నవభూమి :** లారీ ఢీకొని ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన శనివారం పట్టణంలోని మూర్తి రక్షణ నగర్, కొండుబట్లవారిపాలెం అడ్డ రోడ్డు సమీపంలో చోటుచేసుకుంది. అయితే మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.







